**మెదక్ జిల్లాలో ఓటింగ్ 86.69 శాతం**

# ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యం



కోనాపూర్‌లో క్యూలైన్‌లో ఓటర్లతో నిలబడిన పద్మాదేవేందర్‌రెడ్డి

- చిన్నచిన్న సంఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్
- మెదక్ నియోజకవర్గంలో 81.03 శాతం, నర్సాపూర్ నియోజకవర్గంలో 88.04 శాతం
- మెదక్ జిల్లాలో మధ్యాహ్నం ఒంటి గంట వరకు 50 శాతం పోలింగ్
- అందరి దృష్టి డిసెంబర్ 3న ఫలితాలపైనే..

మెదక్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): మెదక్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చిన్నచిన్న ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోటెత్తారు. గ్రామాల్లో ఉదయం నుంచి పోలింగ్ స్టేషన్ల వద్ద ఓటర్లు బారులు తీరి కనిపించారు. గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు నగరాల్లో ఉండే ప్రజలు పల్లెబాట పట్టారు. ఉదయం 11 గంటల వరకు మెదక్ నియోజకవర్గంలో 30.11 శాతం పోలింగ్ కాగా, నర్సాపూర్ నియోజకవర్గంలో 30.42 శాతం ఓటింగ్ జరిగింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ శాతం అమాంతంగా పెరిగింది. మెదక్ నియోజకవర్గంలో 50.62 శాతం పోలింగ్ కాగా, నర్సాపూర్ నియోజకవర్గంలో 50.97 శాతం పోలింగ్ జరిగింది. మధ్యాహ్నం 3 గంటల వరకు మెదక్ జిల్లాలో 69.33 శాతం పోలింగ్ కాగా, మెదక్ నియోజకవర్గంలో 69.42 శాతం, నర్సాపూర్ నియోజకవర్గంలో 69.24 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం ఐదు గంటల వరకు మెదక్ నియోజకవర్గంలో 85.03 శాతం పోలింగ్, నర్సాపూర్ నియోజకవర్గంలో 88.04 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా జిల్లాలో 86.69 శాతం పోలింగ్ నమోదైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా తెలిపారు.

**జిల్లాలో శాతం వారీగా ఓటింగ్**

మెదక్ జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో 80. 28 శాతం పోలింగ్ నమోదైంది. మెదక్ నియోజకవర్గంలో ఉదయం 9 గంటలకు 9.99 శాతం నమోదు, 11 గంటలకు 30.11 శాతం, మధ్యాహ్నం ఒంటి గంటకు 50.62 శాతం నమోదైంది. 3 గంటలకు 69.42 శాతం, 5 గంటల వరకు 85.03 శాతం నమోదైంది. నర్సాపూర్ నియోజకవర్గంలో ఉదయం 9 వరకు 9.01 శాతం, 11 గంటలకు 30.42 శాతం, మధ్యా హ్నం ఒంటిగంటకు 50.97 శాతం, 3 గంటల వరకు 69.24 శాతం, సాయంత్రం 5 గంటలకు 78.89 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లాలో మొత్తంగా 86.69 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా తెలిపారు.

**ఈవీఎంలో అభ్యర్థుల భవితవ్యం**

మెదక్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చెదురుమదురు ఘటనలు మినహా మొత్తం 2 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సాయంత్రం 5 గంటల లోపు క్యూలో ఉన్నవారికి ఓటేయడానికి అనుమతిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పెద్దసంఖ్యలో ఓటు వేశారు. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలో నిక్షిప్తం కాగా.. ఈ నెల 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఇప్పుడు అందరి దృష్టి ఫలితాలపై నెలకొన్నది.


హవేళీఘనపూర్ మండలంలోని కూచన్‌పల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి కుటుంబ సభ్యులు



కౌడిపల్లిలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సతీమణి సుజాతమ్మ


కోనాపూర్‌లో పోలింగ్ బూత్‌లో ఓటు వేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి


ఓటు వేస్తున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

## ఓటుకోసం క్యూలో కలెక్టర్



జిల్లా కేంద్రంలోని ఒకటో వార్డు ఔరంగాబాద్‌లో మెదక్ ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా క్యూలైన్‌లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ బూత్‌కు వచ్చిన కలెక్టర్ స్థానిక ఓటర్లతో కలసి క్యూలో నిలబడ్డారు. దాదాపు 20 నిమిషాల పాటు క్యూలో ఉండి.. సాధారణ ఓటరు మాదిరిగా ఓటు వేశారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు.

-మెదక్ అర్బన్, నవంబర్ 30

## ఓటేసిన ఎస్పీ

మెదక్‌రూరల్, నవంబర్ 30: మెదక్‌మండల పరిధిలోని మాచవరంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెదక్ పట్టణంలోని జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ ఓటు హక్కు వినియోగించుకుని, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.


మాచవరంలో ఓటుహక్కు వినియోగించుకున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని


శివ్వంపేట: కుటుంబ సభ్యులతో కలసి గోమారంలో ఓటు హక్కు వినియోగించుకున్న నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి


చిన్నశంకరంపేట పోలింగ్ కేంద్రం వద్ద ఓటు హక్కును వినియోగించుకోవాలని మహిళలకు బొట్టుపెట్టి సూచిస్తున్న సఖి సభ్యులు


మెదక్ జిల్లా కేంద్రంలో బారులు తీరిన ప్రజలు



శివ్వంపేటలో సెల్ఫీ పాయింట్ వద్ద నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి